పారిశుధ్య చర్యలు పకడ్బందీగా చేపట్టాలి

అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్

మధిర, ఆగస్టు 23 : గ్రామాల్లో పారిశుధ్య చర్యలు పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ డీ.మధుసూదన్‌నాయక్ అన్నారు. శుక్రవారం మధిర వ్యవసాయ మార్కెట్‌యార్డులో మధిర నియోజకవర్గ మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలతో పారిశుధ్యంపై సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని, డ్రైనేజీలు శుభ్రంగా ఉండేలా నీరు ఆగకుండా ప్రవహించేలా ఉండేలా చూడాలన్నారు. ఖాళీ ప్లాట్లు, ప్రదేశాల్లో పిచ్చిమొక్కలు, పొదుపు శుభ్రం చేయాలని, నీటి నిల్వలు ఉండే తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డెంగీ, జ్వరాలు వచ్చిన చోట వైద్య ఆరోగ్యశాఖతో సమన్వయం చేసుకొని నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు.

ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ ఆదేశించారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో మధిర నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి పెండింగ్ దరఖాస్తులను రోజువారీ లక్ష్యం ఏర్పరుచుకొని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని, సోమవారం స్వీకరించిన దరఖాస్తులు శుక్రవారం లోగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. తిరస్కరించిన దరఖాస్తుల విషయమై కారణాలు అర్జీదారుడికి తెలపాలన్నారు. ఓటరుజాబితా సవరణలో పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. ఓటరు జాబితా సర్వే పటిష్టంగా జరగాలని, ఎన్నికల సంఘం నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. అర్హులందరూ ఓటుహక్కు పొందేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్షలో మధిర నియోజకవర్గ తహసీల్దార్లు, నయాబ్ తహసీల్దార్లు పాల్గొన్నారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్

మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

ఐసీడీఎస్ సీడీపీవో నిర్మలజ్యోతి

సత్తుపల్లి, ఆగస్టు 23: మహిళాలు, బాల బాలికల చట్టాలు, హక్కులపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ కల్లూరు ప్రాజెక్టు సీడీపీవో నిర్మలజ్యోతి అన్నారు. మహిళా స్త్రీ శిశు, సంక్షేమ శాఖ, బాలల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కల్లూరు పట్టణంలో గురుకుల పాఠశాలలో శుక్రవారం కిషోర బాలికలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సీడీపీవో నిర్మలా జ్యోతి, ఐసీడీఎస్ జిల్లా కోఆర్డినేటర్ సమ్రీన్ మాట్లాడారు. అనంతరం కల్లూరు 10, 12 అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని మహిళలకు చట్టాలు, హక్కులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏసీడీపీవో రత్తమ్మ, రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, సూపర్‌వైజర్లు సంధ్యారాణి, సుజాత, అంగన్‌వాడీ టీచర్లు సావిత్రి, రాజకుమారి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐసీడీఎస్ సీడీపీవో నిర్మలజ్యోతి

27న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలి

ఖమ్మం రూరల్, ఆగస్టు 23 : రైతులకు పంటల రుణమాఫీ వందశాతం చేయాలని కోరుతూ ఈ నెల 27వ తేదీన రైతుసంఘం ఆధ్వర్యంలో జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని రైతుసంఘం రాష్ట్ర నాయకుడు బండి బండి రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం వరంగల్ క్రాస్‌రోడ్ తమ్మినేని సుబ్బయ్యభవన్‌లో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఊరడి సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నాకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. సమావేశంలో నాయకులు నండ్రా ప్రసాద్, పీ సంగయ్య, వై ఉపేందర్, ఎన్ కృష్ణ, రామయ్య, గురువయ్య, నాగేశ్వరరావు, రంజాన్‌పాషా పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

విద్యాసంస్థల్లో జాతీయ అంతరిక్ష దినోత్సవం

ఖమ్మం రూరల్, ఆగస్టు 23 : మండల కేంద్రంలోని ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం జాతీయ అంతరిక్ష దినోత్సవం ఘనంగా జరిగింది. చంద్రయాన్-3 మిషన్ చారిత్రాత్మక విజయానికి గుర్తుగా భారతదేశం అంతరిక్ష దినోత్సవం జరుపుకుంటున్నదని కళాశాల చైర్మన్ కాట్రపల్లి నవీన్‌బాబు తెలిపారు. సరిగ్గా ఏడాది క్రితం ఆగస్టు 23న విక్రం ల్యాండర్ చంద్రుడి ఉపరితలాన్ని తాకిందని గుర్తుచేశారు. చంద్రుడిపై ల్యాండింగ్ సాధించిన నాల్గో దేశంగా, చంద్రుడి దక్షిణ ధ్రువప్రాంతాన్ని చేరుకున్న మొదటి దేశంగా మనదేశానికి పేరుప్రఖ్యాతులు వచ్చాయన్నారు. విద్యార్థినులు స్పేస్ మోడల్‌ను ప్రదర్శించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బీ గోపాల్, అకడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణతోపాటు వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

ప్రియదర్శినిలో పాల్గొన్న ప్రిన్సిపాల్, డైరెక్టర్లు.

తనికెళ్లలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థినులు

'త్రివేణి'లో..

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 23: నగరంలోని త్రివేణి పాఠశాలలో శుక్రవారం జాతీయ అంతరిక్ష దినోత్సవం జరిగింది. ఉపన్యాసం, క్విజ్, వ్యాస రచన పోటీల విజేతలకు బహుమతులను డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ ప్రదానం చేశారు.

తనికెళ్లలో..

కొణిజర్ల, ఆగస్టు 23: మండలంలోని తనికెళ్లలో గల గిరిజన బాలికల డిగ్రీ కళాశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఫిజికల్ సైన్స్ డిపార్ట్‌మెంట్, ఐఈఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ డీ శ్రీవాణి మాట్లాడుతూ విద్యార్థినులు అంతరిక్ష విజ్ఞాన శాస్త్ర రంగంలో మరింత రాణించాలని సూచించారు. క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ నవ్య, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ప్రజ్ఞాఐశ్వర్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

మాణిక్యారం ఘటనపై డీసీసీబీ ప్రత్యేక దృష్టి

ఖమ్మం వ్యవసాయం, ఆగస్టు 23: కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలం మాణిక్యారంలో చోటు చేసుకున్న ఘటనపై డీసీసీబీ ప్రత్యేక దృష్టి సారించింది. గురువారం రాత్రి అదే గ్రామంలో యూరియా బస్తాలను డంప్ చేస్తుండగా పక్కా సమాచారంతో కొమరారం ఎస్సై పట్టుకున్న సంగతి విధితమే. ఇల్లెందు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాం నుంచి రాత్రి వేళ డీసీసీబీ డైరెక్టర్‌కు చెందిన గోదాంకు యూరియా బస్తాలను తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడ్డారు, ఘటనకు సంబంధించి డీసీసీబీకి చెందిన ఓ డీజీఎంను విచారణ చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. శనివారం సదరు అధికారి ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టే అవకాశం ఉంది.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

ముదిగొండ, ఆగస్టు 23 : ఉపాధ్యాయులు సమయానికి పాఠశాలకు వచ్చి సమయపాలన పాటించాలని జిల్లా అకడమిక్ ఆఫీసర్ రవికుమార్ అన్నారు. శుక్రవారం ముదిగొండలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల హాజరుశాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్తగా పాఠశాలలో చేరిన వారికి యూనిఫాం, పాఠ్య పుస్తకాలు అందించాలన్నారు. ఎంఈవో శ్యాంసన్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

డీఎల్‌పీవో రాంబాబు

తిరుమలాయపాలెం, ఆగస్టు 23 : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డీఎల్‌పీవో రాంబాబు ఆదేశించారు. మండలంలోని తిరుమలాయపాలెం, అజ్మీరతండా గ్రామపంచాయతీల్లో శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండ మండలస్థాయి అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో సూర్యనారాయణ, వైద్యాధికారి అలివేలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కళాకారుల ప్రదర్శన

తిరుమలాయపాలెం, ఆగస్టు 23 : మండలంలోని సుద్దవాగుతండాలో శుక్రవారం సీజనల్ వ్యాధులపై సంస్కృతిక కళాకారులు అవగాహన కల్పించారు. వివిధ కళారూపాల ద్వారా డెంగీ, మలేరియా, అతిసార వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

బోనకల్లు, ఆగస్టు 23 : ఇంటి పరిసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారి స్రవంతి సూచించారు. శుక్రవారం నారాయణపురం, తూటికుంట్ల, చొప్పకట్లపాలెం, ఆళ్లపాడు, గోవిందాపురం గ్రామాల్లో హెల్త్‌క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రజలు పరిశుభ్రత పాటించాలన్నారు. ఎక్కడా నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. ఇళ్లలో పాతటైర్లు, పూలకుండీలు, కూలర్లు, ఫ్రిజ్ వెనుక కంటైనర్ వీటిలో నిల్వ ఉండే నీటిలో దోమలు ఎక్కువ పెరుగుతాయన్నారు. వీటి వల్ల దోమకాటుకు గురై జ్వరాలు సోకుతాయన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ కావ్య, ఐకేపీ ఏపీఎం పద్మలత, ఎంపీవో శాస్త్రి, ఎంఎల్‌హెచ్‌పీ ప్రియాంక, ఎంఎల్‌హెచ్‌పీ సింధూ, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో వైద్యశిబిరాలు

వేంసూరు, ఆగస్టు 23: వేంసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మర్లపాడు, రామన్నపాలెం, నాయుకులగూడెం, అమ్మపాలెం, బీరాపల్లి గ్రామాల్లో శుక్రవారం వైద్య శిబిరాలు నిర్వహించారు. 163 మందికి వివిధ రకాల అనారోగ్య సమస్యలకు చికిత్స చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు ఇందుప్రియాంక, పల్లవి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

వీఎం బంజరలో వైద్యశిబిరం

పెనుబల్లి, ఆగస్టు 23: మండలవలోని వీఎం బంజర గ్రామంలోని యూపీఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఎంపీడీవో అన్నపూర్ణ, ఎంపీవో ఉపేంద్రయ్య శుక్రవారం ప్రారంభించారు. వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు చేశారు. లంకాసాగర్ పీహెచ్‌సీ డాక్టర్, సిబ్బంది, గ్రామపంచాయతీ సెక్రటరీ, సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు వీఎం బంజరలో రాపిడ్ సర్వే చేశారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ చల్లించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మాటూరుపేటలో డ్రై డే

మధిరరూరల్, ఆగస్టు 23 : మండల పరిధిలోని మాటూరుపేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వీరబాబు ఆధ్వర్యంలో శుక్రవారం డ్రైడే ఫ్రై డే నిర్వహించారు. ఇంటింటి సర్వే నిర్వహించి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వీరబాబు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అవగాహన పెంచుకుని అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెంలో పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో రాంబాబు

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **మూల వంశీగౌడ్**, S/o : **మురళీధర్‌గౌడ్**, **వయస్సు** : 33 సం॥లు, **వృత్తి** : వ్యాపారము, **నివాసం** : ఇ.నెం. 6-38, రాయదుర్గ, దుర్గా హుసేన్ షాష్ మలీ, హైదరాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా రిజిస్ట్రారు మధిర సబ్ రిజిస్ట్రారు వారి పరిధిలోని ఖమ్మం జిల్లా పరిషత్ బోనకల్ మండల పరిషత్ బోనకల్ గ్రామ పంచాయితీ బోనకల్ గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా సర్వే నెం. 27/E మింజమలె 220.25 చ॥గ॥లు విస్తీర్ణంగా గల స్థిరాస్తి ఖాళీ నివేసన స్థలమునకు హద్దులు యింటు చెంట జతపరచబడిన ప్లానులో చూపిన విధంగా New H.No. 11-13, **డాక్యుమెంట్ నెం. 1828/2024** గల ఆస్తికి హద్దులు : **తూర్పు** : కటికర్ల విజయలక్ష్మి, పంజాల జగదాంబ, మూల సునీత గార్ల ఇస్తులు, **దక్షిణం** : పంజాల జగదాంబ గారి ఆస్తి, **పడమర** : 20 అడుగుల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం** : మొల్ల సందీప్ గారి రైస్ మిల్లు.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **కోట నరేష్**, S/o : **పకీరయ్య**, **వయస్సు** : 28 సం॥లు, **వృత్తి** : వ్యవసాయం, **నివాసం** : ఇ.నెం. 2-97/1, నారాయణపురం, బోనకల్ మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా రిజిస్ట్రారు వారికి చెందిన మధిర సబ్ రిజిస్ట్రారు వారి అధికార ప్రాంతములో ఖమ్మం జిల్లా పరిషత్ బోనకల్ మండల పరిషత్ నారాయణపురం గ్రామ రెవిన్యూ రికార్డుకు చెందిన నారాయణపురం గ్రామ పంచాయితీ ఏరియాలోని ఇ.నెం. 4-23 (అసెస్మెంట్ నెం. 321)గా గల ఆర్.సి.సి. ఇంటి నిర్మాణ వైశాల్యం చ॥అ॥ 368.57లు, ఎ.సి.సి. నిర్మాణ వైశాల్యం చ॥అ॥ 168.58లు. ఎ.సి.సి. టాయిలెట్స్ చ॥అ॥ 41.13లు అందుగల కరెంటు మీటరు, నీటిపంపు యుక్తముగా గల మొత్తం స్థల విస్తీర్ణం చ॥గ॥ 178.24లు, **డాక్యుమెంట్ నెం. 1149/2024** గల స్థిరాస్తికి హద్దులు : **తూర్పు** : గ్రామ పంచాయితీ రోడ్డు, **దక్షిణం** : కోట ఆశీర్వాదం గారి ఇల్లు, **పడమర** : కోట శ్రీనివాసరావు గారి ఇల్లు, **ఉత్తరం** : నా తాలూకా మిగిలిన స్థలము.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **చిన్నం రామరాజు**, S/o : **చిన్న వెంకట సుబ్బరాజు**, **వయస్సు** : 48 సం॥లు, **నివాసం** : ఇ.నెం. 5-39/A, రేపల్లెవాడ గ్రామం, ఏన్కూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : 1వ పార్టీ వారు : చిన్నం రామరాజు గారి వాటా విలువ రూ. 5,05,5000/-, ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, వైరా సబ్ రిజిస్ట్రార్ వారి అధికార పరిధిలో ఖమ్మం జిల్లా పరిషత్, ఏన్కూరు మండల పరిషత్, రేపల్లెవాడ గ్రామ పంచాయితీలో చేరిన నారాల గ్రామ రెవిన్యూ రికార్డుకు చెందిన రేపల్లెవాడ గ్రామములో గల గృహ సహిత నివేశన స్థలము విస్తీర్ణం చ॥గ॥ 158.66లు ఇందుకు సరియగు చ॥మీ॥ 132.65 అందుగల ఇ.నెం. 5-39/1 అసెస్మెంట్ నెం. 456గా గల గృహము యొక్క ఆర్.సి.సి. నిర్మాణ వైశాల్యము చ॥అ॥ 405.0లు, అట్టి గృహమునకు గల విద్యుత్ సర్వీసు మీటరు విద్యుత్ వగైరా ఫిట్టింగులతో గల గృహము యొక్క వార్షిక అద్దె విలువ రూ. 8000/-లు, గృహము యొక్క వయస్సు 10 సం॥లు, **డాక్యుమెంట్ నెం. 2270/2024** అట్టి గృహ సహిత నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు** : గ్రామ పంచాయితీ రోడ్డు, **పడమర** : చిన్నం వెంకటేశ్వర రాజు గారి గృహము, **ఉత్తరం** : చిన్నం ఉదయ్ రాజు గారి గృహము, **దక్షిణం** : దళపతి వెంకటేష్ రాజు గారి ఖాళీ స్థలము.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **కంచపోగ నర్సమ్మ**, D/o : **అలవాల కాటయ్య**, W/o : **మల్లేశ్వరరావు**, **వయస్సు** : 33 సం॥లు, **నివాసం** : తూర్పు లోకవరం గ్రామము, కల్లూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ వైరా అధికార పరిధిలో ఖమ్మం జిల్లా పరిషత్, ఏన్కూర్ మండల పరిషత్, తూతక లింగన్నపేట గ్రామ రెవిన్యూకు చెందిన నివేశన స్థలమును విస్తీర్ణము. చ॥గ॥ 219-11లు, ఇందుకు సరియగు చ॥మీ॥ 183-19లు. అందుగల ఇంటి నెం. 3-13గా గల గృహము యొక్క ఆర్.సి.సి. నిర్మాణ వైశాల్యము చ॥అ॥ 672-1లు. అట్టి గృహము యొక్క వయస్సు. 10సం॥లు వార్షిక అద్దె రూ. 24,000/-లు. అట్టి గృహము యొక్క విద్యుత్ సర్వీస్ మీటరు నీటి పంపు యుక్తముగా **డాక్యుమెంట్ నెం. 2067/2024** గల గృహ సహిత నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు** : చెరుకుపల్లి పుల్లయ్య గారి ప్లాటు, **పడమర** : గ్రామ పంచాయితీ రోడ్డు, **ఉత్తరం** : డి.వెంకటేశ్వర్లు గారి గృహము, **దక్షిణం** చెన్నూరి వెంకటేశ్వర్లు గారి గృహము.
జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME
I, **K.VIMALA** (Old Name) D/o, **NARSAIAH KOPPU,** R/o. H.No.1-3-78/3, Saradhi Nagar, Khammam Urban Mandal, Khammam Dist, Telangana State. Hereby Change my Name as **VANGALA VIMALA** (New Name) W/o.**VANGALA BALACHANDER** for all purpose.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

టీఎన్‌జీవోస్ సభ్యత్వ నమోదు

ఖమ్మం, ఆగస్టు 23: టీఎన్‌జీవో అసోసియేషన్ సభ్యత్వ నమోదును ఐడీవోసీలో శుక్రవారం నాయకులు ప్రారంభించారు. డీఎంహెచ్‌వో కార్యాలయ సూపరింటెండెంట్ రాజేందర్‌కు తొలి సభ్యత్వాన్ని అడహాక్ కమిటీ కో కన్వీనర్ కొణిదెన శ్రీనివాస్ అందజేశారు. కమిటీ సభ్యులు జడ్ఎస్.జయపాల్, కొమరగిరి దుర్గాప్రసాద్, శ్రీధర్ సింగ్, లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఖమ్మం, ఆగస్టు 23: నగరంలోని 23,22,19,40,37 డివిజన్లలోగల సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు 17 మందికి చెక్కులను వారి ఇళ్ల వద్ద నగర మేయర్ పునుకొల్లు నీరజ శుక్రవారం అందించారు. డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా ముక్తార్, కార్పొరేటర్లు కమర్తపు మురళి, మందడపు లక్ష్మీమనోహర్ రావు, చామకూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఓపీఎస్ పునరుద్ధరించాలని ధర్నా

ధర్నా చేస్తున్న ఉద్యోగులు

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 23: ఓల్డ్ పెన్షన్ స్కీం(ఓపీఎస్) పునరుద్ధరిస్తామన్న కాంగ్రెస్ హామీని రాష్ట్ర ప్రభుత్వం నిలుపుకోవాలన్న డిమాండుతో టీఎస్ సీపీఎస్ ఈయూ ఆధ్వర్యంలో ఉద్యోగులు శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్, ప్రధాన కార్యదర్శి నరసింహారావు, నాయకులు చర్ల శ్రీనివాసరావు, శ్వేత, భాను, సంపత్, జిలాని, వై.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు భోజనం

అంగన్‌వాడీ టీచర్లతో సమావేశమైన సీడీపీవో

రఘునాథపాలెం, ఆగస్టు 23: గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల్లోనే భోజనం వండి పెట్టాలని ఖమ్మం అర్బన్ సీడీపీవో వీరభద్రమ్మ టీచర్లను ఆదేశించారు. రఘునాథపాలెం రైతు వేదికలో ఖమ్మం అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లతో ఆమె శుక్రవారం సమావేశమయ్యారు. ప్రీ స్కూల్ యాక్టివిటీస్ పకడ్బందీగా నిర్వహించాలన్నారు.

ఓటరు నమోదుకు సహకరించాలి

బోనకల్లు, ఆగస్టు 23 : ఓటరు నమోదు కార్యక్రమానికి రాజకీయ నాయకులు సహకరించాలని తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్ కోరారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో ఓటరు నమోదుపై రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీ నుంచి అక్టోబర్ 18 వరకు బీఎల్‌వోలు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాల నిండిన యువత ఆన్‌లైన్‌లో కానీ, స్వయంగా కానీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ లక్ష్మణ్, నాయకులు ఆనందరావు, నాగేశ్వరరావు, సత్యనారాయణ, తిరుపతిరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తహసీల్దార్ పున్నంచందర్

రహదారి నాణ్యతా ప్రమాణాలను పరీక్షిస్తున్న చీఫ్ ఇంజినీర్ విల్లాల్

పనుల్లో నాణ్యత పాటించాల